క్లుప్తంగా

రజక సంఘం క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని

కోవెలకుంట్ల: పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో రజక సంఘం క్యాలెండర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆల్వకొండ మద్దిలేటి ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను కాటసాని ఆవిష్కరించారు. సంఘం నాయకులు శ్రీనివాసులు, నాగేంద్ర, పెద్దయ్య, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు లాకర్ బీరువా వితరణ



బీరువా అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కోవెలకుంట్ల: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు ఆదివారం లాకర్ బీరువాను వితరణ చేశారు. 1992–93 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు తాము చదివిన పాఠశాలకు గుర్తుగా బీరువాను హెచ్‌ఎం రాజయ్యకు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జీవీఎస్ ప్రసాద్‌రెడ్డి, ఆరిఫ్ బాషా, మసూద్, కృష్ణయ్య, అబ్దుల్ సత్తార్, మనోహర్, మధు, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు నాగేశుడు, శ్రీపతి పాల్గొన్నారు.

మంగపల్లెలో వైద్య శిబిరానికి స్పందన



వైద్య శిబిరానికి తరలివచ్చిన జనం

సంజామల: మండల పరిధిలోని మంగపల్లె గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పెద్దిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన సుమారు 800 మందికి గుండె, ఊపిరితిత్తులు, షుగర్, బీపీ, కంటి, చర్మం, కిడ్నీ తదితర సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్దిరెడ్డి షేక్షావల్ రెడ్డి, పెద్దిరెడ్డి మౌలాల్ రెడ్డి పాల్గొన్నారు.

చేయూత నూతన అధ్యక్షుడి ఎన్నిక



లక్ష్మణ్‌ను సత్కరిస్తున్న సభ్యులు

డోన్ టౌన్: చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన అధ్యక్షుడిగా వి.లక్ష్మణ్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామనాయుడు అధ్యక్షతన సభ్యులు సమావేశమై ఆయన్ను ఎన్నుకున్నారు. అనంతరం పూలమాలలతో సత్కరించారు. సంస్థ ఉపాధ్యక్షుడు టైలర్ బాషా, సభ్యులు మున్సిపాలిటీ బాషా, రాజేష్, హరి, తాయన్న, హెచ్‌ఎం గోవిందరెడ్డి పాల్గొన్నారు.

చికెన్ విక్రేతకు జరిమానా



జరిమానా రశీదును అందజేస్తున్న అధికారులు

బేతంచెర్ల: రిపబ్లిక్ డే రోజున నిబంధనలను అతిక్రమించి పట్టణంలో చికెన్ విక్రయాలు జరిపిన రాజు చికెన్ సెంటర్ నిర్వాహకుడికి రూ.3 వేల జరిమానా విధించినట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుజాత, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున తెలిపారు. సమాచారం మేరకు తనిఖీ చేశామన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



మెటీరియల్ అందుకున్న విద్యార్థులు

డోన్ టౌన్: పట్టణంలోని నెహ్రూనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు వివేకానంద సేవా సమితి తరుపున పబ్లిక్ పరీక్షలకు ఉపయోగపడేలా స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సురేష్ బాబు, సేవా సమతి వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్మోహన్, అధ్యక్షుడు నాగభూషణంరెడ్డి, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ శ్రీనివాసులు, కార్యదర్శి, రంగయ్య, కోశాదికాధి ఏవీ రావు, రాజా సుధాకర్‌గుప్త పాల్గొన్నారు.





డోన్ సబ్ కోర్టు వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న జడ్జి తంగమణి, డోన్ ఆర్డీఓ నరసింహులు..



డీఎస్పీ శ్రీనివాసులు..



తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగమణి,



రిటైర్డ్ ఆర్మీ జవాన్‌ను సత్కరిస్తున్న త్రివర్ణ కాలనీ యువకులు

మువ్వన్నెల రెపరెపలు

- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండా ఆవిష్కరించిన అధికారులు

డోన్: గణతంత్ర దినోత్సవ వేడుకలను డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలపై జాతీయ జెండాను ఆయాశాఖల ఉన్నతాధికారులు ఆవిష్కరించారు. ఎందరో మహనీయుల ప్రాణత్యాగాల ఫలితంగా సర్వసత్తాక గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్నామని డోన్ సీనియర్ సివిల్ జడ్జి తంగమణి అన్నారు. స్థానిక సబ్ కోర్టు వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. ఆర్డీఓ నరసింహులు, డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్, చైర్మన్ సప్తశైల రాజేష్, తహసీల్దార్ నాగమణి, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హనీఫ్, వ్యవసాయశాఖ ఏడీఏ అశోక్‌వర్ధన్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడీఏ డాక్టర్ నాగరాజు ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే పట్టణంలోని త్రివర్ణ కాలనీలో మాజీ ఆర్మీ జవాన్లను ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంపై ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భానుసింగ్ జెండా ఆవిష్కరించారు.



బేతంచెర్ల: జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న తహసీల్దార్

- డోన్ రూరల్: రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నాగమణి, చిన్నమల్కాపురం ప్రాథమిక వైద్యశాలలో డాక్టర్ చెన్నకేశవులు, ఆర్టీఓ కార్యాలయంలో క్రాంతికుమార్ జెండావిష్కరణ చేశారు.
- బేతంచెర్ల: మండల వ్యాప్తంగా గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రకాశ్‌బాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్, వైస్ ఎంపీపీ రంగస్వామి, పోలీస్‌స్టేషన్‌ల్ సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ రమేష్ బాబు, ఆర్మీ జవాన్లు, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ హరిప్రసాద్, చైర్మన్ చలంరెడ్డి, విద్యుత్ కార్యాలయంలో ఏడీ మధుసూదన్ రెడ్డి, రైల్వేస్టేషన్‌లో స్టేషన్ మాస్టర్ రూప్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కాగా భూగర్భ గనుల శాఖ, డ్రైవర్స్ కాలనీలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించలేదు.



ప్రభుత్వాస్పత్రిలో సూపరింటెండెంట్ హనీఫ్

- ప్యాపిలి: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లక్ష్మిదేవి, జెడ్పీటీసీ సభ్యుడు బోరెడ్డి శ్రీరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భారతి, సర్కిల్ కార్యాలయంలో సీఐ వెంకటరామిరెడ్డి తదితరులు పతాకావిష్కరణ చేశారు. ఎమ్మార్సీలో ఎంఈఓ వెంకటేశ్ నాయక్, పీహెచ్‌సీలో వైద్యాధికారిణి వాణిశ్రీ జెండా ఆవిష్కరించారు. స్థానిక ప్రియదర్శిని విద్యార్థులు త్రివర్ణపతాకాలతో నిర్వహించిన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



జెండాకు సెల్యూట్ చేస్తున్న ఆర్టీఓ క్రాంతికుమార్



ప్యాపిలి: గ్రామ పంచాయతీ కార్యాలయంలో..



బేతంచెర్ల: మద్దిలేటి స్వామి ఆలయంలో..



బేతంచెర్ల ఎంపీడీఓ కార్యాలయంలో..



బేతంచెర్ల: నగర పంచాయతీ కార్యాలయంలో ప్రశంసా పత్రాలు అందజేత



ప్యాపిలి: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

వాడవాడలా గణతంత్ర వేడుకలు

బనగానపల్లె రూరల్: నియోజకవర్గంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బనగానపల్లె జూనియర్ సివిల్ కోర్టులో ఇన్‌చార్జ్ జడ్జి షేక్ అబ్దుల్‌రెహమాన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ నిబద్ధత కలిగి ఉండాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నారాయణరెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటరమణ, ఎంపీపీ మానస వీణ, వైస్ ఎంపీపీ లక్ష్మీదేవి జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అలాగే గ్రంథాలయంలో బషీర్ అహ్మద్, డీఆర్‌డీఏ వెలుగు కార్యాలయంలో ఏపీఎం అడ్డాకుల శ్రీనివాసులు, పంచాయతీరాజ్ కార్యాలయంలో ఏఈ రమణ, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈఈ మధుసూదన్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ ప్రవీణ్‌కుమార్, మంజునాథ్‌రెడ్డి, ఎస్ఐ దుగ్గిరెడ్డి, నందివర్గం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటసుబ్బయ్య జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.

- కోవెలకుంట్ల: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి అబ్దుల్ రెహమాన్, మార్కెట్‌యార్డులో కార్యదర్శి జయప్రకాశ్‌రెడ్డి, కోవెలకుంట్ల పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ హనుమంతునాయక్, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ తకీబాషా, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పవన్‌కుమార్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వరప్రసాదరావు, మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈఓ ప్రకాష్‌నాయుడు జెండా ఆవిష్కరించారు. వ్యవసాయశాఖ ఏడీఏ సుధాకర్, ఆర్‌అండ్‌బీ డీఈ సునీల్‌రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ శివకుమార్, ఎస్ఐలు మల్లికార్జునరెడ్డి, భూపాలుడు, సీహెచ్‌సీ డాక్టర్లు చంద్రశేఖర్‌రెడ్డి, విద్యాసాగర్, ట్రాన్స్‌కో ఏఈ రామమోహన్, ఆర్టీసీ డిపోలో మేనేజర్ తిరుపతయ్య ఆయా కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రమాదేవి, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఉమ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రాజయ్య, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం అరుణకుమారి జెండా ఆవిష్కరించారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులకు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, తిరుపాలు, ఓబులేసు తెలిపారు.



బనగానపల్లె ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, అధికారులు

- సంజామల: తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీఓ సాల్మన్, ఏరియా పశు వైద్యశాల ఏడీ మోహన్ రావు, ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.



సంజామల తహసీల్దార్ కార్యాలయంలో..



కోవెలకుంట్ల: పంచాయతీ కార్యాలయ ఆవరణలో జెండా వందనం చేస్తున్న ఈఓ



సంజామల ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విన్యాసాలు

- కొలిమిగుండ్ల: స్థానిక తహసీల్దార్ కార్యాయలంలో తహసీల్దార్ బాల ఈశ్వరరెడ్డి జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.
- అవుకు: రెవెన్యూ కార్యాలయం, ఎంపీడీఓ, పోలీస్‌స్టేషన్, సబ్ రిజిస్ట్రార్, పశువైద్యశాల, అవుకు మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



బనగానపల్లె: కోర్టులో జెండా ఆవిష్కరణ చేస్తున్న జడ్జి షేక్ అబ్దుల్ రెహిమాన్



కొలిమిగుండ్ల: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్



అవుకు: పశువైద్యశాలలో..



కొలిమిగుండ్ల: భరతమాత వేషధారణలో విద్యార్థులు

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



బహుమతులు అందజేస్తున్న పెండేకంటి దంపతులు

కోవెలకుంట్ల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత విద్యా సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఆదివారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కోవెలకుంట్ల పట్టణానికి చెందిన దేవి జ్యువెలర్స్ అధినేత పెండేకంటి సుబ్రమణ్యం, విజయలక్ష్మి దంపతులు కళాశాల అభివృద్ధికి రూ. లక్ష ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఏటా వచ్చే వడ్డీ మొత్తాన్ని ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు అందజేస్తున్నారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గత ఏడాది సీనియర్ ఇంటర్‌లో ప్రథమ స్థానం సాధించిన రఫీకి బంగారు పతకం, ఫాతిమాకు వెండి పతకం, జూనియర్ ఇంటర్‌లో మధుకావేరి, మనీషకు నగదు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే కళాశాలకు రూ. 10 వేలు విలువ చేసే కుర్చీలను అందజేశారు. ప్రిన్సిపాల్ రమాదేవి, అధ్యాపకులు రామలింగారెడ్డి, మద్దిలేటిస్వామి, రామాంజులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను గౌరవించాలి



పావురాలను ఎగుర వేస్తున్న ఉపాధ్యాయులు

డోన్ టౌన్: రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరు గౌరవించాలని ఉపాధ్యాయుడు వెంకటసుబ్బారెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం పాతపేట జెడ్పీ హైస్కూల్‌లో జెండాను ఆవిష్కరించారు. శాంతికి చిహ్నంగా పావురాలను ఎగురవేశారు. అనంతరం రాజ్యాంగం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

వ్యవసాయానికి ఈవారం విద్యుత్ వేళలు

కోవెలకుంట్ల: మండలంలోని ఆయా ఫీడర్ల పరిధిలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటి వేళల్లో తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ రామమోహన్ తెలిపారు. కోవెలకుంట్ల, కలుగొట్ల, గుళ్లదూర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని భీమునిపాడు, అమడాల, గుంజలపాడు, జోళదరాశి, రేవనూరు, కలుగొట్ల, పొట్టిపాడు, హరివరం, కొత్తపల్లె, అల్లూరు ఫీడర్లకు సంబంధించి ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని పేర్కొన్నారు.

సంజామలలో విద్యుత్ వేళలు

సంజామల: మండలంలోని సంజామల, ఆకుమల్ల, పేరుసోముల, నొస్సం సబ్‌స్టేషన్‌ల పరిధిలో ఈ వారం వ్యవసాయానికి ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని ఏఈ దుర్గ శ్రీనివాస్ తెలిపారు. ముక్కమల్ల, అల్వకొండ, రెడ్డిపల్లె, వసంతాపురం, కమలపురి, రెడ్డిపల్లె, అక్కంపల్లె, గిద్దలూరు, ఆర్.లింగందిన్నె, మిక్కినేనిపల్లె గ్రామాల్లో పగటి పూట 9 గంటల విద్యుత్ సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు.

తంగిరాల మృతి తీరని లోటు

కోవెలకుంట్ల: ప్రముఖ జానపద విజ్ఞాన వేత్త, బెంగళూరు తెలుగు విశ్వవిద్యాలయ శాఖ అధ్యక్షుడు ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావు మృతి తీరని లోటు అని రిటైర్డ్ లైబ్రేరియన్ పల్లె నరసింహారెడ్డి అన్నారు. దేశ స్వాతంత్రం కోసం బ్రిటీష్ వారిని గడగడలాడించిన విప్లవ సింహం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, కరువు సమయంలో దానధర్మాలు చేసి దాన కర్ణుడిగా పేరొందిన బుడ్డా వెంగళరెడ్డి జీవిత చరిత్రలను రేనాటి సూర్యచంద్రులుగా అభిర్ణిస్తూ తంగిరాల పుస్తకాన్ని రచించి వారి ఖ్యాతిని దేశ నలుమూలాల చాటారన్నారు. తంగిరాల మృతికి నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కిరాణ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

డోన్ టౌన్: పట్టణ కిరాణ మర్చంట్ అసోసియేషన్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక అమ్మవారిశాలలో వ్యాపారులు సమావేశమయ్యారు. కమిటీ అధ్యక్షుడిగా యల్లసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎల్కూరు నరేష్, కోశాధికారిగా సత్యనారాయణను ఎన్నుకున్నారు. వారిని వివేకానంద సేవా సమితి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్‌మోహన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులశెట్టి, తొగట సురేష్‌బాబు, సభ్యుడు రంగయ్య తదితరులు అభినందనలు తెలిపారు.

సొంత పార్టీ నేత నుంచి ముప్పు

డోన్: బీజేపీలో తొలి నుంచి నిస్వార్థంగా సేవ చేసిన తనను అంతమొందించేందుకు ఇటీవల పార్టీలో చేరిన వడ్డె మహరాజ్, ఆయన అనుచరులు ప్రయత్నిస్తున్నారని బీజేపీ డోన్ నియోజకవర్గ కన్వీనర్ సందు వెంకటరమణ ఆరోపించారు. ఆదివారం పార్టీ సీనియర్ నాయకులు నటరాజ్, కిరణ్, రవికుమార్ తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం తనను నానా దుర్భాషలాడుతూ వడ్డె మహరాజ్ చెప్పుతో కొట్టబోయారన్నారు. తనను హతమారుస్తానని బెదిరించారని ఆరోపించారు. అక్రమ మద్యం వ్యాపారం చేసేవారితో వడ్డె మహరాజ్ డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ సంగతి పోలీసులకు కూడా తెలుసునన్నారు. ప్యాపిలి మండలం జలదుర్గం గ్రామానికి చెందిన కేసీ మద్దిలేటి, రామచంద్రనాయుడు తనను మట్టుపెట్టేందుకు కుట్ర పన్నుతున్నారని.. పోలీసులు వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వీరి అక్రమాల గురించి పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

విచ్చలవిడిగా మాంసం విక్రయాలు

కోవెలకుంట్ల: స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవాలు, గాంధీజీ జయంతి రోజున మాంసం, మద్యం విక్రయాలు నిషేధం. అయితే ఆదివారం గణతంత్ర దినోత్సవం రోజున కోవెలకుంట్ల పట్టణంలో మద్యం, మాంసం విక్రయాలు యథేచ్ఛగా కొనసాగాయి. గ్రామ పంచాయతీ సర్కిల్, సంతమార్కెట్, గాంధీసెంటర్, రంగరాజుపేట, గాంధీనగర్, తదితర ప్రాంతాల్లో బహిరంగంగా మాంసం విక్రయాలు జరిగాయి. పండుగలు, వివిధ శుభకార్యాల రోజుల కంటే ఎక్కువగా మాంసం విక్రయాలు నిర్వహించడం గమనార్హం. బహిరంగ మాంస విక్రయాలను పలువురు ప్రజా సంఘాలు, మేధావి వర్గాలు తప్పు పట్టాయి. మాంసంతోపాటు పట్టణంలోని పలు చోట్ల మద్యం బాటిళ్లను జోరుగా విక్రయించారు. ప్రైవేట్ మద్యం దుకాణాలు కావడం వల్ల మద్యం విక్రయాలు విచ్చలవిడిగా కొనసాగాయి. క్వార్టర్‌పై రూ. 50 నుంచి వంద రూపాయలు అధికంగా అమ్మి సొమ్ము చేసుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు జరిగాయి. మద్యం అమ్మకాలపై ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం విచారకరం.



కోవెలకుంట్లలో బహిరంగంగా మాంసం విక్రయాలు